సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వ్ బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 18/09/2019**

**వసంత్‌దాదా నగరి సహకారి బ్యాంక్ లి., ఒస్మానాబాద్, మహారాష్ట్రపై విధించిన నిర్దేశాల కాలపరిమితి పొడిగింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 35 A, సబ్-సెక్షన్ (1) క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, రిజర్వ్ బ్యాంక్, ప్రజాక్షేమం దృష్ట్యా, **వసంత్‌దాదా నగరి సహకారి బ్యాంక్, ఒస్మానాబాద్, మహరాష్ట్రకు**, నవంబర్ 13, 2017, పనివేళల ముగింపునుండి, నిర్దేశాలు జారీచేసింది. ఆ తరువాత, ఈనిర్దేశాల కాల పరిమితి, సెప్టెంబర్ 13, 2019 వరకు పొడిగించబడింది. రిజర్వ్ బ్యాంక్ ఇప్పుడు, ఈనిర్దేశాలను మరొక నెల, అనగా - సెప్టెంబర్ 14, 2019 నుండి అక్టోబర్ 13, 2019 వరకు పొడిగించింది. ఈ నిర్దేశాల అనుసారంగా, డిపాజిట్ల ఉపసంహరణ (withdrawal) / స్వీకారంపై (acceptance) కొన్ని నిబంధనలు / పరిమితులు విధించబడ్డాయి. ఈ నిర్దేశాల పూర్తి వివరాలు, ప్రజల సమాచారంకోసం, **వసంత్ దాదా నగరి సహకారి బ్యాంక్,** ఆవరణలో ప్రదర్శించబడ్డాయి. పరిస్థితులనుబట్టి, రిజర్వ్ బ్యాంక్ ఈఆదేశాలలో మార్పులు చేయవచ్చు. నిర్దేశాలు జారీ చేసినంత మాత్రాన రిజర్వ్ బ్యాంక్, వారి లైసెన్సును రద్దుచేసినట్లు భావించరాదు. బ్యాంకు, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు, కొన్ని నిబంధనలకు కట్టుబడి, బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తుంది.

**యోగేశ్ దయాల్**
చీఫ్ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/724**